

వల్లూరుతోటలో పేలిన గ్యాస్ సిలిండర్

ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలోని వల్లూరు పంచాయతీ పరిధి వల్లూరుతోటలో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలడంతో సమీపంలోని కుటుంబ సభ్యులు దివి వెంకట్రావు (75), భార్య ఆదిలక్ష్మి (60) కోడలితో సహా తీవ్ర గాయాలపాలయ్యారు. బాధితుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని గ్రామస్తులు 108 వాహనంలో పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పాలకొల్లు నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ రాజకుమార్ ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

నిత్యాన్నదాన ట్రస్ట్ పేరుతో వసూళ్లు..!

రెండేళ్లుగా నిలిచిన నిత్యాన్నదానం - లక్షల నగదు ఏమైందంటూ పలువురు విమర్శలు - దేవస్థానానికి చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పంచారామాల్లో ఒకటైన భీమవరంలోని శ్రీ ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయంలో నిత్యాన్నదానం ట్రస్ట్ పేరుతో లక్షల వసూలు చేశారు. గతంలో ఈ ఆలయంలో నిత్యాన్నదానం నిర్వహించేందుకు నిత్యాన్నదానం పేరుతో కొందరు ట్రస్ట్‌గా ఏర్పడి దాతల నుంచి విరాళాల సేకరించారు. సేకరించిన విరాళాలతో కొంతకాలం సోమేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని సజావుగా కొనసాగించారు. అయితే కరోనా నేపథ్యంలో నిత్యాన్నదానం నిలిచిపోయింది. ఈ క్రమంలో స్వామివారి పేరుతో వసూలు చేసిన నగదు సుమారు రూ.48 లక్షల వరకూ నిల్వ ఉంటుందని, అయితే ఆ నగదు ట్రస్టు ఏర్పాటుచేసిన వ్యక్తులు దేవాలయానికి ఇప్పటివరకూ అప్పగించకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు రెండేళ్లు గడుస్తున్నా ఆలయ అధికారులు ఇప్పటివరకూ పట్టించుకోకపోవడంపై దాతలు, యాత్రికులు ఆగ్రహం చేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వసూళ్ల..

వాస్తవంగా ప్రముఖ పంచారామ క్షేత్రమైన సోమేశ్వర స్వామి పేరు మీద అనధికారికంగా వసూలు చేసే హక్కు ఎవరికీ లేదు. యాత్రికుల నుంచి విరాళాలు సేకరిస్తే నేరుగా ఆలయ పేరు మీద తీసుకోవాల్సి ఉంటుంది. ఎటువంటి అనుమతి లేకుండా బయట వ్యక్తులు ఒక ట్రస్ట్‌గా ఏర్పడి నగదు వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధం. కనీసం వసూలు చేసిన నగదు సుమారు రెండేళ్లయినా ఆలయానికి చేరకపోవడం దారుణం. ఈ విషయంపై గతంలో పనిచేసిన ఆలయ ఇఒ నగదు వసూలు చేసిన సభ్యులతో మాట్లాడి నగదును రప్పించే ప్రయత్నం చేసినా ఆయన ప్రయత్నాలు ఫలించకపోగా ఆయన ఇక్కడి నుంచి బదిలీ కావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు గతంలో ఆలయ ఛైర్మన్‌గా పనిచేసిన మహిళ భర్త చేసిన పొరపాటుకు ఆమెను పూర్తిగా ఛైర్మన్ పదవి నుంచి తొలగించడమే కాకుండా కనీసం సభ్యురాలుగా కూడా ఉంచలేదు. పంచారామ క్షేత్రంలో చోటు చేసుకుంటున్న ఘటనలు యాత్రికుల మనోభావాలను దెబ్బతినేలా ఉంటున్నాయి. ఎంతో పురాతన ఆలయమైన పంచారామంలో ఎటువంటి అవకతవకలకూ ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని యాత్రికులు కోరుతున్నారు.

వెంటనే చర్యలు తీసుకోవాలి : డిప్యూటీ కమిషనర్

సోమేశ్వరస్వామి దేవాలయంలో బయట వ్యక్తులు ఆలయం పేరు మీద నగదు వసూలు చేయడం చట్ట విరుద్ధమని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు తెలిపారు. సోమవారం ఓ ఫిర్యాదు తనిఖీల్లో భాగంగా సోమేశ్వర స్వామి దేవాలయానికి వచ్చిన ఆయనను ప్రజాశక్తి విలేకరి నిత్యాన్నదాన నగదుపై అడిగారు. ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో వసూలు చేసిన నగదు దేవస్థానానికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆలయ ఇఒ కృష్ణంరాజుకు సూచించారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం



ప్రజల సమస్యలు వింటున్న జెసి రామ్ సుందర్‌రెడ్డి

'స్పందన'లో వచ్చిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 275 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీఓపెన్ కాకుండా సమస్యకు కచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. మండలస్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత బాధ్యతతో నిర్వహిస్తే జిల్లాస్థాయి స్పందనకు ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉండదని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అధికారులు స్నేహపూరిత వాతావరణంలో సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్‌మాధుర్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, డిపిఒ జివికె.మల్లికార్జునరావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కనీస వేతనాలివ్వాలని అంగన్‌వాడీల నిరసన



ఆకివీడు : ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - తణుకు రూరల్

అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఒక వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పి, ఇప్పుడు అందరికంటే తక్కువ వేతనం ఇవ్వడం ఏమిటని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కళ్యాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ విమర్శించారు. సోమవారం స్థానిక సొసైటీ రోడ్డులో ఉన్న సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు రిలే దీక్షలు నిర్వహించారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్‌ను రెగ్యులర్ చేయాలని, అంగన్వాడీలపై వేధింపులు ఆపాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిడిపిఒ ప్రమోదినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణి, రాయ్ మాట్లాడుతూ జగన్ ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలు మరిచి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇప్పుడు రూ.13,500 ఇస్తుంటే, మన రాష్ట్రంలో రూ.11,500 ఇస్తున్నారని తెలిపారు. అంగన్వాడీల ఓట్లు కోసం పచ్చి అబద్దాలు చెప్పారని నేటి పరిస్థితి చెప్పకనే చెబుతోందని విమర్శించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులొచ్చినా ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, నేతలు గార రంగారావు, కె.నళినిరాణి, రాజకుమారి, వసంత, మణి మాలతి, వెంకాయమ్మ, బి.సత్యవతి, డివిఎస్.ప్రభావతి, లక్ష్మి, మహేశ్వరి, పార్వతి, సత్యమాల, మధు శీలా పాల్గొన్నారు.

పెనుమంట్ర: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కానూరి తులసి మాట్లాడారు. కార్యక్రమానికి కె.విజయలక్ష్మి, కె.మంజురాణి, జి.శ్రీదేవి, కె.కమల, వివివి.నాగలక్ష్మి, కె.దుర్గ, మౌనిక, వి.సరస్వతి, కె.సాయిమహాలక్ష్మి నాయకత్వం వహించారు. దీక్షలకు ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్, సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, సిఐటియు నేత ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ సంఘీభావం తెలిపారు.

పోడూరు: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్, జవ్వాది శ్రీను, దేవ సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు వి.ఉషారాణి, పీతల రాజమణి, బి.వెంకట్రావ్, శ్రీదేవి, ఉమాదేవి, కుమారి, నాగలక్ష్మి, రజని, పద్మావతి తదితరులు నాయకత్వం వహించారు.

మొగల్తూరు: అంగన్వాడీల వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.పెద్దింట్లు, గుబ్బల రాజేశ్వరి, కె.భోగేశ్వరి, శ్రీలక్ష్మి, ప్రేమకుమారి, కె.కామాక్షి పాల్గొన్నారు.

పాలకోడేరు: విస్సాకోడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు ఎమ్‌డి.హసీనా, సిఐటియు జిల్లా నాయకులు బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు, ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ నేతలు మహాలక్ష్మి, నాగరత్నం, నిర్మల, దుర్గ, వై.వెంకటలక్ష్మి, లక్ష్మి, శాంతికుమారి, తాయారు, సీతారత్నం, సావిత్రి, పద్మ పాల్గొన్నారు.

ఆకివీడు : పాదయాత్రలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని మరిచారని, హామీని వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సిడిపిఒ సెంటర్ వద్ద రాష్ట్ర వ్యాప్త దీక్షలో భాగంగా సోమవారం స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకురాలు ఎస్‌కె.హసీనా అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.తవిటినాయుడు, అంగన్‌వాడీ అసోసియేషన్ నాయకులు కె.మార్తమ్మ, ఎస్‌కె.హసీనా, ఎ.సుబ్బమ్మ, పైడేశ్వరి, కుసుమ, ఝాన్సీ, ప్రమీల కృష్ణకుమారి పాల్గొన్నారు.

పెంటపాడు: అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రతిపాడులోని సిడిపిఒ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దీన స్వరూప్‌రాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, నేత చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే డిసెంబర్ 8 నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్.అనురాధ, బి.జయలక్ష్మి, వి.కనకమహాలక్ష్మి, డి.ప్రభారాణి, వి.ప్రసన్న గాయత్రి, శ్రీదేవి, సిహెచ్.సీతామహాలక్ష్మి, జి.జయలక్ష్మి, పి.రాధారాణి, జి.వీరమ్మ, బి.శైలజకుమారి తదితరులు పాల్గొన్నారు.



తణుకులో సిడిపిఒ ప్రమోదినికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు



తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు

ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్



భీమవరం రూరల్ : మున్సిపల్ కాలనీ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భీమవరం మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల గడుస్తున్నా నేటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. భీమవరం జిల్లా కేంద్రం కావడం, జనాభా పెరిగినా కార్మికుల సంఖ్య పెరగలేదని, దీంతో పని భారం విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 21న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో విజయవాడలో రిలే దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు నీలాపు రాజు, నిమ్మకాయ ధనలక్ష్మి, బంగారు వరలక్ష్మి, ధనాల చినపెద్దిరాజు, ఎం.శివ, ఎస్‌కె.నాగూర్, ఎం.మునియ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ధనాల దానయ్య, కొడమంచిలి బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వేతనాలు ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్నకాలంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి నేతలు కె.దయామణి, గొడవ మిస్సమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

తణుకు రూరల్: పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బివి.రమణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికుల సంఖ్య పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్, మున్సిపల్ యూనియన్ నాయకులు కామన మునిస్వామి, ఎన్.ఆదినారాయణబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నాలుగున్నరేళ్ల నుంచి కాలయాపన చేస్తుందని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.కృష్ణబాబు, మంగ, అనంతలక్ష్మి, ఎం.శ్రీను, కె.అయ్యప్ప, రమేష్ పాల్గొన్నారు.

రబీలో ప్రతి ఎకరాకూ సాగునీరందించాలి

రైతులకు ఇబ్బందుల్లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

స్థానిక మెంటే వారి తోట సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిధ సమస్యలపై ప్రధానంగా చర్చించారు. రైతులు, కౌలు రైతులు, సామాన్య ప్రజానీకంతో పాటు వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశానికి నాయకులు చింతకాయల బాబూరావు అధ్యక్షత వహించగా, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతాంగానికి ఇబ్బందిలేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలు దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని, ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు, కౌలురైతులకు సంచులు, బరకాలు అందించడంతోపాటు ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందిలేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఎటువంటి కోతలు లేకుండా మద్దతు ధర అందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. పిఆర్126 రకాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రకం తక్కువ రోజుల్లో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. గతంలో కూడా దీన్ని సూపర్‌ఫైన్‌గా కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ రకాన్ని ప్రోత్సహించి రైతులకు ఇబ్బందిలేకుండా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీలో సాగునీటి ఎద్దడి లేకుండా ప్రతి ఎకరాకూ తాగునీరందించాలన్నారు. ఆక్వా రైతులు నష్టపోకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేవన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లు, కమ్యునిటీ హాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే రూ.లక్షా యనభైవేలు సరిపోవడం లేదన్నారు. కనీసంగా రూ.ఐదు లక్షల రణం అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్, కేతా గోపాలన్, కౌరు పెద్దిరాజు, కె.నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, బి.వాసుదేవరావు పాల్గొన్నారు.

గూండాయిజాన్ని అరికట్టాలని వినతి

ప్రజాశక్తి - ఆకివీడు

పట్టణంలో గుండాయిజం, రౌడీయిజం, మాదకద్రవ్యాల వినియోగం రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, వాటిని వెంటనే అరికట్టాలని అఖిలపక్ష శాంతి పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సిపిఎం కార్యాలయంలో సమావేశమైన కమిటీ సభ్యులు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు, తహశీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రాలు అందజేశారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత చెడిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కె.తవిటినాయుడు, బొల్లా వెంకట్రావు, అంబటి రమేష్, చిరంజీవి సత్యనారాయణ, డివి రమణమూర్తి, గంధం ఉమా సత్యనారాయణ, డోకల లక్ష్మి, పెంకి అప్పారావు, బర్లాల అప్పలనాయుడు, సందక సూరిబాబు ఉదయ్ కుమారి, నెల్లి సూరిబాబు పాల్గొన్నారు.

చంద్రబాబుకు షరతులేని బెయిల్ హర్షణీయం : కొత్తపల్లి

ప్రజాశక్తి - మొగల్తూరు

చంద్రబాబుకు హైకోర్టు షరతులు లేని బెల్ మంజూరు చేస్తూ తీర్పు ఇవ్వడం హర్షిణీయమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మొగల్తూరులోని టిఆర్‌కెకార్ బజార్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుతోపాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారందరిపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తోందని విమర్శించారు. హైకోర్టు తీర్పుతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛత మరోసారి బయటపడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వన్నెంరెడ్డి శీను, గుగ్గిలపు మురళి, కర్రి వీరస్వామి, ముక్కు పుల్లయ్య, గురుజు శ్రీను, మెండు రాజేష్, కొత్తపల్లి నాగరాజు, దూసనపూడి కోటి, గుడాల చింతన్న ఉన్నారు.

చంద్రబాబు నాయుడుకు హైకోర్టు షరతులు లేని బెల్ మంజూరు చేయడంతో టిడిపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో పార్టీ మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.

22న ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత సమావేశం

ప్రజాశక్తి - వీరవాసరం

ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్ సోమవారం ప్రకటనలో కోరారు. ఈ నెల 22వ తేదీన మండలంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరగనుందని తెలిపారు. ఈ సమావేశాలకు జిల్లా నలుమూలల నుంచి సంఘం నాయకులు హాజరుకానున్నారని, భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ నిర్వహించబోయే కార్యక్రమాలను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు, మేధావులు సమావేశం విజయానికి తోడ్పడాలని కోరారు.

లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతి లబ్ధిదారునికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు. జక్కరంలో సెంట్రల్ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది సోమవారం సందర్శించారు. జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ పారిశుధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు తదితర సౌకర్యాలను అందించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధానలక్ష్యమన్నారు. మొబైల్ వ్యాన్ యాత్ర కార్యక్రమంలో మహిళలు, విద్యార్థులు భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం గురించీ ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కూచంపూడి పద్మావతి, ఉపసర్పంచి కూచంపూడి లక్ష్మీపతిరాజు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె.మల్లికార్జునరావు, రెవెన్యూ, గృహనిర్మాణం పాల్గొన్నారు.

ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకు వచ్చే ఏడాదికి గాను పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎమ్‌డిహెచ్.మెహరాజ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ పర్యాటకం, బాధ్యతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్ నెస్ రంగాలకు సంబంధించిన వారు దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తులను www.rural.tourism.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బెస్ట్ రూరల్ టూరిజం విలేజెస్‌గా ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పురస్కారాలు అందజేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 98499 09082, 63099 42024 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతు సంక్షేమమే ధ్యేయం : ఎఎంసి ఛైర్మన్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగాఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సారధ్యంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పని చేస్తోందని ఎఎంసి ఛైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ తెలిపారు. ఎఎంసి నూతన పాలకవర్గ తొలి సమావేశం సోమవారం మార్కెట్ యార్డులోని మీటింగ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేస్తోందన్నారు. గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రైతుల అవసరాలను తీరుస్తున్నారన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులను ఆర్బికేల ద్వారా సరఫరా చేయడంతో పాటు రైతు పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మార్కెట్ యార్డులో ప్రస్తుతం జరుగుతున్న వ్యాపారమే కాకుండా మరిన్ని ఉత్పత్తులు రైతుల తీసుకొచ్చి వ్యాపారం జరిగేలా ట్రేడర్లను సమీకరించాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దాళ్వాకు సాగునీటి ఎద్దడి రాకుండా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సీలేరు జలాలు తీసుకొచ్చేలా ముఖ్యమంత్రితో మాట్లాడి తగు చర్యలు తీసుకున్నారన్నారు. సమావేశంలో ఎఎంసి వైస్ ఛైర్మన్ చోడగిరి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఎఎంసి సెక్రటరీ ప్రభాకర్ మాట్లాడారు. ఎడిఎ మురళీకృష్ణ, కొమ్ముగూడెం, ఆరుగొలను, కుంచనపల్లి సొసైటీల ఛైర్మన్లు వెలిశెట్టి నరేంద్ర కుమార్, చిక్కాల సత్యనారాయణ, గుమ్మల్ల తాతారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమే లక్ష్యం : పివిఎల్

ప్రజాశక్తి - కాళ్ల


ఉండి : ప్రాతళ్లమెరకలో కార్యక్రమంలో పాల్గొన్న పివిఎల్

పేదల సంక్షేమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. ప్రాతళ్లమెరకలో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్‌పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, వైసిపి గ్రామ అధ్యక్షులు వేగేశ్న బాలగణపతి వర్మ, మండల కోఆప్షన్ సభ్యుడు గుబ్బం జార్జ్ బెనహర్ పాల్గొన్నారు.

ఉండి:మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని మహిళలనుద్దేశించి డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. సోమవారం కోలమూరులో గ్రామ సర్పంచి నడింపల్లి సత్యవతి రాంబాబు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వై నీడ్స్ ఎపి జగన్ కార్యక్రమంలో భాగంగా పివిఎల్ నరసింహరాజు తొలుత కోలమూరు బస్టాండ్ సమీపంలో పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఎంపిటిసి పేరిచర్ల అరుణ భార్గవి, నాయకులు గంద్రాజు రాజేష్ వర్మ, రణస్థల మహంకాళి పాల్గొన్నారు.

గణపవరం : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్ ప్రభుత్వం మరలా రావాలని వైసిపి మండల కన్వీనర్ దండు రాము అన్నారు. కాశిపాడు సచివాలయం వద్ద జరిగిన రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి. ఎంపిటిసి జంపన పద్మావతి, పంచాయతీ కార్యదర్శి ఆర్‌డి.రామారావు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

తాడేపల్లిగూడెం:వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. రహదారిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం శ్రీచైతన్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులతో రిలయన్స్ మార్ట్ నుంచి తాలూకాఫీస్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి చిన్నారులు గులాబీ పూలు ఇచ్చి హెల్మెట్ ధరించాలని, నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు.

ప్రకృతిని పరిరక్షించుకోవాలి

తాడేపల్లిగూడెం:ప్రకృతిని సంరక్షించుకోవాలని నిట్ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. వాసవీ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ ఫర్ సస్టైన్ బుల్ ఎన్విరాన్ మెంట్ అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ముఖ్యఅతిథి నిట్ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ దినేష్ శంకర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి మనం చేసే కీడు వల్లే పర్యావరణ సమస్యలు కలుగుతున్నాయన్నారు. ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించి ప్రకృతిని సంరక్షించుకోవాలన్నారు. నిట్ ఢిల్లీకి చెందిన ఒబ్బు చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాంబాబు మాట్లాడారు.

కనకరత్నమాలకు సత్కారం

ఆచంట:భీమలాపురం గ్రామానికి చెందిన శ్రీదేవి ఆర్యవైశ్య మహిళా సేవా మండల అధ్యక్షురాలు కొత్త కనకరత్నమాల చేసిన సేవలను అభినందిస్తూ సోమవారం ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.

22న డయల్ యువర్ డిపిటిఒ

భీమవరం :రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా వ్యాప్తంగా భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు డిపోల బస్సులకు సంబంధించి ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ ఎపిఎస్ ఆర్‌టిసి నిర్వహించినట్లు జిల్లా ఇన్‌ఛార్జి, జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్‌విఆర్ వరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తేదీ ఉదయం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ డయల్ యువర్ డిపిటిఒ కార్యక్రమంలో ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించబడతాయన్నారు. ప్రయాణికులు 9959225479 నంబరుకు ఫోన్ చేసి సమస్యలను తెలపాలని చెప్పారు.

టిడిపి, జనసేనకు మద్దతివ్వాలి : పితాని

ఆచంట:కుల మతాలకు అతీతంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే రచ్చబండ కార్యక్రమం ముఖ్యోద్దేశమని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం సోమవారం అయోధ్యలంకలో జరిగింది. ఈ సందర్భంగా పితాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.సూర్యకుమారి, మండల అధ్యక్షులు కేతా మీరయ్య, భీమలాపురం సర్పంచి మాధవరావు పాల్గొన్నారు.

పోడూరు : రాబోయే ఎన్నికల్లో అవినీతి వైసిపిని గద్దె దింపి టిడిపి, జనసేన కూటమి విజయానికి ప్రతి కార్యకర్తా సైనికునిలా పోరాడాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం పోడూరులో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన రచ్చబండలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, రావి హరీష్ బాబు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాంకు' పలు ఫిర్యాదులు

వీరవాసరం:జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మండలం నుంచి పలు ఫిర్యాదులు చేసినట్టు అర్జీదారులు సోమవారం తెలిపారు. రాయకుదురు గ్రామ పంచాయతీ పరిధిలోని జగన్నాథరావుపేటకు చెందిన నురుకుర్తి కృపా గంగాభవాని తనకు చెందిన పంట భూమిపై చెల్లబోయిన ప్రదీప్‌కుమార్ అక్రమంగా పట్టాదారు పాసుబుక్కు పొంది రైతు భరోసా లబ్ధి పొందుతున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా తన పేరున ఉన్న భూమిని వేరొకరి పేరున పాస్ బుక్కుకు అవకాశం కల్పించిన వారి చర్యలు తీసుకుని ఆ భూమిపై తన హక్కులను సక్రమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే రాయకుదురులో పంచాయితీ స్థలాన్ని ఆక్రమించుకుని రాకపోకలకు ఇబ్బంది కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు పోలిశెట్టి రామచంద్రరావు, కె. సుబ్బారావు, కెపెద్దిరాజు తదితరులు ఫిర్యాదు చేశారు.

కేంద్ర ప్రభుత్వ లబ్ధి అందేలా కృషి చేయాలి

భీమవరం :వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చివరి లబ్ధిదారుని వరకూ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులు కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు చేపట్టిన ముందస్తు ప్రణాళికపై ప్రియాంక్ చతుర్వేది జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జనవరి 26వ తేదీ వరకూ జిల్లాలోని పంచాయతీల్లో యాత్ర సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య, నరసాపురం ఆర్‌డిఒ ఎం.అచ్యుత్ అంబరీష్, అధికారులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవి దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నిక

నరసాపురం టౌన్ :స్థానిక 12వ వార్డు వీవర్స్ కమిటీ హాల్లో చౌడేశ్వరీదేవి దేవాంగ సంక్షేమ సంఘం సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బళ్ల రమేష్ కుమార్, దేశెట్టి సత్యనారాయణ, కోశాధికారిగా బళ్ల భవానీప్రసాద్, గౌరవాధ్యక్షులుగా నల్లా నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కనకం వరప్రసాద్‌ను మరో 24 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వి.మధుసూదనరావు, గోరు లింగరాజు, ద్వారా పార్థసారధి పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ఉండి:గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అన్నారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను ఉండి శాఖా గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయ అధికారి జక్కంపూడి వెంకట కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, నల్లా సత్యకృష్ణ కిరణ్‌ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించి విద్యార్థులకు బహుమతులు అందజేసిన నల్లా సత్య కృష్ణకిరణ్ ప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కె.బెనర్జీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.రామలక్ష్మి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముదునూరి శివరామరాజు, శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న ఎంపిపి



బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేంద్ర కుమార్

పాలకోడేరు : విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని పాలకోడేరు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేంద్ర కుమార్ అన్నారు. గొల్లలకోడేరులో గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా డిజిటల్ గ్రంథాలయాల ఓరింటేషన్, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి ఎంపిటిఒ నాగేంద్ర కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. గ్రంథాలయ అధికారి జి.బాలరాజు ఈ వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పివివి.సాయిప్రసాద్, సూర్యనారాయణ రాజు పాలొన్నారు.

పెనుమంట్ర : మానవత, మార్టేరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా రోటరీ క్లబ్ హాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అదికారి పిటి.శివకుమార్ తెలిపారు. పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వీరవాసరం : విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని ఎంపిపి దుర్గా భవాని తెలిపారు. గ్రంథలయ వారోత్సవాల ముగింపు సభ వీరవాసరం బోను పవిడియ్య గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు బి.హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి వీరవల్లి దుర్గా భవాని, సర్పంచి చికిలే మంగతాయారు పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వీరవాసరంహైస్కూల్ తెలుగు పండిట్ పంపన సాయిబాబా, శెట్టిబలిజపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణపవరం : గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రంథ పాలకురాలు ఎన్.సుభాషిణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రత్న దుర్గా కుమారి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

దోమల వ్యాప్తిని అరికడదాం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

దోమల వ్యాప్తిని అరికడదాం, ప్రజారోగ్యాన్ని పరిరక్షిద్దామంటూ మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా సోమవారం వైద్య ఉద్యోగులు అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఎన్‌టిఆర్ జంక్షన్ పరిధిలోని 10, 11 వార్డుల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తాడేపల్లిగుడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమతెరలు వాడాలని, ఇంటి కిటికీలకు, తలు పులకు జాలీలు బిగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు మేరీ, పోసమ్మ, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.